నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 09, జులై 2024

పేజీలు: 04



## నియోజకవర్గ అభివృద్ధే

# నా లక్ష్యం..

- 150 డివిజన్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

**నేటి ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 08:**

కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని, ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. నియోజకవర్గ పరిధి 150 డివిజన్ రెజమెంటల్ బజార్‌లో 19.17 లక్షలతో సిసి రోడ్డు పనులను, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక, కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షులు గౌరీ శంకర్, కాంగ్రెస్ నాయకులు బాబురావు, నందికంటి రవి, సంతోష్ యాదవ్ లతో కలిసి, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ప్రారంభించారు. ఈ సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవానికి సహకరించిన సంబంధిత అధికారులను ఎమ్మెల్యే అభినందించి, సన్మానించారు. అనంతరం రెజమెంటల్ మిగతా 2లో..



## ప్రకృతిని కాపాడేందుకు ప్రతీఒక్కరూ

# బాధ్యత తీసుకోవాలి

### కోటి మొక్కలు నాటడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొన్నం

- ఆక్సీజన్ ఇచ్చే మొక్కలను అందరం కాపాడుకోవాలి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

నియోజకవర్గం రామంతపూర్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కోటికి పైగా మొక్కలు నాటే వనమహత్సవం కార్యక్రమం ఈ రోజు నుండి ప్రారంభించామన్నారు. ఇప్పటికీ 60లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం ప్రకృతిని కాపాడుటకు మిగతా 2లో..




# ఏసీబీ వలలో ఘనపూర్ ఎస్ఐ

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ఐ ఆనంద్ గౌడ్




**మెదక్ ప్రతినిధి దయానంద రెడ్డి, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 8:**

**మెదక్ జిల్లా హవేలీ** ఘనపూర్ మండల ఎస్ఐ ఆనంద్ గౌడ్ సీజ్ అయిన ఇసుక టిప్పర్ రిలీజ్ కోసం ఎస్ఐ ఆనంద్ గౌడ్ డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితుడు పూల గంగాధర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో సోమవారం ఏసీబీ అధికారులు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు దొరికిపోయారు. హవేలీ ఘనపూర్ మిగతా 2లో..

## మిర్యాలగూడ మున్సిపల్ ఆఫీస్

# ఆకస్మిక తనిఖీ..

- సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవు
- అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వివరాలు 02లో..



నేటి ఫోకస్ న్యూస్

మంగళవారం 09, జులై 2024

## ఏసీబీ వలలో హావేలీ ఘనపూర్ ఎస్ఐ

(మొదటిపేజీ తరువాయి..)

పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ అధికారుల సోదాలు కొనసా గుతున్నాయి. పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది.



## నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం..

(మొదటిపేజీ తరువాయి..)

బజారులో ఉన్న గల్లీలను పరిశీలించారు. ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని రెజమెంటల్ బజార్ వాసులకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ హకీమ్, జిహెచ్ఎంసి డి.ఈ ఆంజనేయులు, జిహెచ్ఎంసి ఏ.ఈ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శన్, మాజీ కార్పొరేటర్ భద్రన్న, సరిత, నగేష్ యాదవ్ పాల్గొన్నారు.



## పకృతిని కాపాడుటకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

బాధ్యతతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని వాటిని కాపాడే బాధ్యత అక్కడ నివసించే స్థానికులది అన్నారు. ఈ రోజు జీహెచ్ఎంసీ పరిధిలోని ముప్పై సర్కిల్లో, 56 ప్రాంతాల్లో ఏడు వేల మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుంది. గతంలో కాకుండా మంచి ఆక్సిజన్ ఇచ్చే మొక్కలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయి జెన్ శేఖర్ రామంతపూర్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.





# మిర్యాలగూడ మున్సిపల్ ఆఫీస్ ఆకస్మిక తనిఖీ

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 8:** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేపట్టిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మరియు ఉద్యోగులతో మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో రేపటి నుంచి బయోమెట్రిక్ సిస్టమ్ పెట్టి ప్రతిఒక్కరి అటనెన్స్ క్లియర్ గా ఉండాలి. అలాగే మున్సిపల్ ఉద్యోగులు అందరూ ఒక డ్రస్ కోడ్ మెయింటైన్ చేస్తూ ఆఫీసు కి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా వారి సమస్యలు తెలుసుకొని పర్యటించాలని, రాబోయే ఆగస్టు15 78వ స్వాతంత్ర దినోత్సవం వరకు మిర్యాలగూడ పట్టణంలో పరిశుభ్రతతో పాటు మున్సిపల్ ఆఫీసు లో కూడా మార్పులు ప్రజలు గ్రహించాలి అంటే అంత బాధ్యతగా ప్రతిఒక్కరూ పనిచేయాలి అని సూచించారు. సమయపాలన లేకపోయిన ప్రజలు ఇంటి నెంబర్, డ్రైనేజ్ సమస్యల గురించి ఫిర్యాదు చేసినచో వెంటనే కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూడాలి. ప్రజలకు స్పందించని అధికారులను తక్షణమే కలెక్టర్ కి ఫిర్యాదు చేసి ఇక్కడి నుంచి బదిలీ చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు.

# ఓల్డ్ బోయిన్‌పల్లి సమస్యలపై మంత్రికి వినతి

- సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**ఫోకస్ న్యూస్ ఓల్డ్ బోయిన్పల్లి కంటోన్మెంట్ జూలై 08:** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని వివిధ సమస్యలపై రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి పోన్నం ప్రభాకర్ గౌడ్ ను సెక్రెటరెట్ లో మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ సమస్యలను త్వరగా పరిష్కరించాలని, టిపిసిసి సెక్రెటరీ దండుగుల యాదగిరి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దండుగుల యాదగిరి మాట్లాడుతూ... ఓల్డ్ డివిజన్ లోని బోయిన చెరువు లో గుర్రపు డెక్క, రోడ్ వైడింగ్, వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మంత్రికి తెలుపగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 119వ డివిజన్ ప్రెసిడెంట్ కావేటి మల్లికార్జున్ యాదవ్, బిసి అధ్యక్షులు కుంటయ్య యాదవ్, జే కనుకరాజు యాదవ్, దండుగుల సందీప్, పరివేధ అంజి యాదవ్, రమణ, భరత్, నరేష్, రాజు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- **50 మందికి కంటి పరీక్షలు**
- **6 గురికి ఆపరేషన్లు: మేడి విజన్ డాక్టర్ రేనా**

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి (స్టేట్ కోఆర్డినేటర్)-జులై 8:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక రిటైర్డ్ సంఘ కార్యాలయంలో అధ్యక్షులు బోడ పల్లి శంకరప్ప ఆధ్వర్యంలో హైదరాబాద్ మెడివిజన్ కంటి ఆసుపత్రిపాడాక్టర్ రేనా వారి సిబ్బంది 50 మంది రిటైర్డ్ ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అందులో ఆరుగురికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి హైదరాబాద్ మెడివిజన్ హాస్పిటల్ కు తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేనా మాట్లాడుతూ కంటి చూపుతగ్గిన వారి కండ్లల్లో వెలిగి నింపడమే మా లక్ష్యం అని. మా ఆస్పత్రి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించడం సంతోషకరమన్నారు. పరీక్షలు నిర్వహించుకున్న వారికి మందులను కంటి అద్దం లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడివిజన్ ఆస్పత్రి ఆర్గనైజర్ ఖలీల్. వర్మ. టెక్నీషియన్ యాదగిరి. రిటైర్డ్ ఉద్యోగ సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ కోట రుక్మాజి. సంఘం ప్రధాన కార్యదర్శి టీ పండరి. వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్. అంబయ్య. సత్యనారాయణ .వీరయ్య. తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

**పెద్ద వంగర, (నేటి ఫోకస్ న్యూస్)-జులై 8:**

పెద్దవంగర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ 75వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి వేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ... వైఎస్ రాజశేఖర రెడ్డి 8 జూలై 1949 – 2 సెప్టెంబర్ 2009), %ూ=% గా ప్రసిద్ధి చెందిన భారతీయ రాజకీయ నాయకుడు. అతను రాష్ట్ర విభజనకు ముందు 2004 నుండి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ 14వ ముఖ్యమంత్రిగా పనిచేశాడు . రెడ్డి నాలుగు 1989, 1991, 1996 మరియు 1998 సార్లు కడప నుండి లోక్‌సభకు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఆరు 1978, 1983, 1985 ఎన్నికయ్యారు. , 1999, 2004 మరియు 2009 పులివెందుల నుంచి పోటీ చేసిన ప్రతి ఎన్నికల్లో విజయం సాధించారు ఆయన ముఖ్యమంత్రి పదవి చేపట్టిన కాలంలో ప్రజల నుండి ఎన్నో మన్ననలను పొందిన ఆయన యొక్క జీవిత చరిత్ర నేటి తరానికి దిక్సూచి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు, దంతాలపల్లి ఉపేందర్, వెంకన్న,పవన్,సంపత్, తిరుమల్ రెడ్డి,మోహన్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆరోగ్యశ్రీ పథకం తెచ్చి ఆదుకున్న దేవుడు వైఎస్ఆర్

- **మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా నివాళులు**
- **మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి**

**నేటి ఫోకస్ న్యూస్, మేడిపల్లి:**

మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తో కలిసి నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ తెలుగు రెండు రాష్ట్రాల ప్రజలకు భరోసానిచ్చి అభివృద్ధి సంక్షేమానికి చిరునా మాగా నిలిచారని అదేవిధంగా పేదల అందరికీ సంక్షే మ పథకాలు అందించిన మహనీయుడని ఆమె కొని యాడారు. రైతులు రాజులు చేయాలని సంకల్పంతో వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు నిచ్చిన మహానుభా వుడని అదే విధంగా ఆరోగ్యశ్రీ పథకం తెచ్చి నిరుపే దలకు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యాన్ని అందించిన ప్రాణదాత రాజశేఖర్ రెడ్డి , ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసి రైతు సంక్షేమ ధ్యేయంగా పనిచేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల పాలిట దేవుడయ్యాడని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జులై 10న కార్మికుల కోరికల దినాన్ని జయప్రదం చేయండి

- **సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్**

**నేటి ఫోకస్మ్స్ ప్రతినిధి (స్టేట్ కోఆర్డినేటర్)-జూలై 8:**

కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేస్తుందని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను తక్షణ ఉపమురించుకోవాలని బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ప్రమాణస్వీకారం చేయకముందే మతోన్మాద కార్పొరేట్ శక్తులకు లాభాలు వచ్చే విధంగా విధానాలను తయారుచేస్తుంది. కార్మికుల పీఎఫ్ బకాయిల చెల్లింపులో యజమానాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించారు. ప్రభుత్వ రంగ సంస్థలను లీజుకివ్వడం లేదా అమ్మి వేయడం ప్రైవేట్ కర్ణ చేయడం లాంటివి మరింత వేగవంతం చేస్తామని



ప్రకటించారు అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో మంచిర్యాల జిల్లాల్లో ఉన్న శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ లను కేంద్ర బిజెపి ప్రభుత్వం బహిరంగ వేలం వేస్తుంది. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు వారికి అప్ప చెప్పే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. కార్మికులకు అనుకూలంగా ఉన్న కార్మిక చట్టాలను మొత్తం మార్చి 4 లేబర్ %ఎశీఎవ% కోలుగా మార్చింది అన్నారు సమ మార్కెట్లో పెరిగిన ధరలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత పర్మనెంట్ స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని అనేక ఆందోళన చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం నోరు మెదపకపోవడం సిగ్గుచేటు అన్నారు. కార్మిక హక్కులు పరిరక్షించాలని కార్మికుల సంక్షేమ చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పతికి సమాన వేత అమలు చేయాలని స్కీం వర్కర్లకు అందరినీ పర్మినెంట్ చేయాలని జులై 10వ తేదీన జరిగే కార్మికుల కోరిక దినంలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు పిలుపునిస్తుందన్నారు.

# సీఐ జితేందర్ రెడ్డిని అరెస్టు చేయాలి

- **ర్యాగట్ల చందు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ధర్మ సమాజ్ పార్టీ**

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్):**

అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాసు మరణానికి కారణమైన సీఐ జితేందర్ రెడ్డి పై హత్యా నేరం మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుల ర్యాగట్ల చందు అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్ రెడ్డి ఏలికలో ఆనాటి కాలంలో లాగా రెడ్డి కులం దౌర్జన్యాలు గ్రామాలలో సామాన్య ప్రజల పైన మరియు ఉద్యోగ రంగంలో కూడా పెరిగిపోతున్నాయని రేవంత్ రెడ్డి సిగ్గుమాలిన రాజ్యాధికారానికి ఇది పరాకాష్ట అని రెడ్డి రాజ్యాం అండతో సామాజిక తీవ్రవాదిగా మారిన సీఐ జితేందర్ రెడ్డి నీ వెంటనే అరెస్టు చెయ్యాలి గ్రామాలలో వేల ఏండ్లుగా దళితుల పై అగ్రకుల రెడ్ల ఆధిపత్యం ఏ విధంగా సాగిందో ఉద్యోగ వ్యవస్థ లో కూడా దళిత ఉద్యోగుల పై రెడ్డి అధికారులు అదే ఆధిపత్యాన్ని చలాయిస్తున్నారు. తెలంగాణలో రెడ్డి రాజ్యం రాగానే వీళ్ళు ఇంకా చెలరేగి పోయి సోషల్ టెర్రరిస్టుల మాదిరిగా దళితు ల్ని వేధిస్తున్నారు. అందులో భాగం గానే నీతి, న్యా యంగా ఆత్మగౌరవంతో బతికే అశ్వారావుపేట శ్రీరా ముల శ్రీనివాస్ ఎ సిఐ జితేందర్ రెడ్డి అధికార ఆధిపత్యంతో హింసించాడు అందుకే అన్యాయంగా శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ రేవంత్ రెడ్డీ ప్రభుత్వానిదే నని వెంటనే జితేందర్ రెడ్డి మరియు అతని చంచాలుగా పని చేస్తున్న పోలీసుల్ని ఉద్యోగాల నుండి వెంటనే డిస్మిస్ చేసి అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది.



# ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న మెదక్ ఎంపీ

**మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి, (నేటి ఫోకస్ న్యూస్)-జులై 8:**

పాపన్నపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని సోమవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్నారు. రఘునందన్ రావు ను పూర్ణకుంభంతో ఆలయ చైర్మన్ బాలా గౌడ్, పూజారులు, ఆలయ అధికారులు కలిసి స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకుడు దుర్గ భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహిం చి తీర్థ ప్రసాదాలు అందజేశా రు.అర్చకుడు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఆలయ చైర్మన్ బాలా గౌడ్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, ఆలయ సిబ్బంది, పూజారులు, ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.









## విలీనం పేరుతో భూములను స్వాహా చేయాలనే
# సీఎం కొత్త నాటకం

- వాటర్ బోర్డు చైర్మన్ గా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ కు నీళ్లు ఎందుకు ఇస్తలేవు
- విలీనాన్ని 80% జనాలు వ్యతిరేకిస్తున్నారు
- నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర నిధులు మంజూరు చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డి పై విరుచుకుపడ్డ బోర్డు నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 08:**

కంటోన్మెంట్ జిహెచ్ఎంసిలో విలీనంపై కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డులో మీడియాతో రామకృష్ణ మాట్లాడుతూ... 80శాతం మంది ప్రజలు విలీనానికి వ్యతిరేకంగా ఉన్నారని, విలీనం వలన కంటోన్మెంట్ ప్రజలకు లాభలకంటే, ఎక్కువ నష్టాలే అని తెల్చి చెప్పారు. కంటోన్మెంట్ ప్రజలు కోరుకుంటుంది నీళ్లు, నిధులు, అభివృద్ధి అని అన్నారు. వాటర్ బోర్డు కు చైర్మన్ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ కు ఎందుకు నీళ్లు ఇస్తలేరని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ప్రజల మీద సవతి తాల్లి ప్రేమ చూపిస్తుందాని రేవంత్ రెడ్డిపై బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ విరుచుకుపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి కావలసింది కంటోన్మెంట్ ప్రజల అభివృద్ధి కాదు. భూముల కోసమే విలీనమని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం విలీనంలో కేవలం సివిల్ ప్రాంతాలను మాత్రమే ఇస్తానంది. ఆర్మీ భూములు కావాలంటే వాటి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వ భూములు ఇవ్వాల్సిందే అని చెప్పారు. విలీనం అయితే సస్యశ్యామలంగా ఉన్న కంటోన్మెంట్ కాంక్రీట్ జంగిల్ గా మారుతుందాని తేల్చి చెప్పారు.

**కెసిఆర్ రేవంత్ రెడ్డి ఇద్దరు తోడుదొంగలే..**

గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని విస్మరించారని, అభివృద్ధి జరగాలంటే రాష్ట్ర నిధులు మంజూరు చేస్తే నియోజకవర్గంలో అభివృద్ధి అవుతుందని అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో కెసిఆర్ రేవంత్ రెడ్డి కొన్ని భూములను వాళ్ళ పార్టీల కోసం ఆక్ పై చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ వంశ తిలక్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్, ఆరేపల్లి రాజేందర్, బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్ శ్రీనివాస్, బిజెపి నాయకులు శంకర్, అశోక్, ఎస్సీ మోర్చా నాయకుడు రాకేష్, బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ జయంతి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు పారించారని గుర్తు చేశారు. రాజశేఖర్ రెడ్డి కృషి వల్లనే నేడు తెలంగాణ పాడిపంటలతో సస్యశ్యామలమైందని గుర్తు చేశారు. పేదల వైద్యం కోసం 104, 108 అత్యవసర వైద్య సేవలతో పాటు ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు లక్కాకుల సతీష్ కుమార్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్
# చెక్కులు పంపిణీ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 08:**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మారేడ్ పల్లి మండలం పరిధిలోని కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న 8మంది లబ్ధిదారులందరికు, మారేడ్ పల్లి మండల ఆఫీసులో ఇన్ చార్జి తహసిల్దార్ అశోక్ కుమార్ తో కలిసి, ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వంమాని, పేద ప్రజల కోసం ఇంకా ఎన్నో సంక్షేమాలు తీసుకువచ్చే దిశగా ప్రక్రియ చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంతోష్ యాదవ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఎంటెక్‌లో వైష్ణవికి గోల్డ్ మెడల్

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్)-జులై8:**

సదాశివపేట పట్టణానికి చెందిన నాగారం వైష్ణవి ఎంటెక్లో గోల్డ్ మెడల్ సాధించింది. 2022 23 సంవత్సరంలో సివిఆర్ కాలేజ్ హైదరాబాదులో విద్యను అభ్యసించింది. యూనివర్సిటీలో ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా వారిలో ఎంటెక్ చదువుతున్న నాగారం వైష్ణవి యూనివర్సిటీ టాపర్గా నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం నాడు కళాశాల యాజమాన్యం ఛాన్సర్ మరియు సిబ్బంది కలిసి వారి చేతుల మీదుగా ఎంటెక్లో గోల్డ్ మెడల్ సాధించినందుకు ఆమెను సత్కరించారు. ఈ మేరకు కళాశాల యాజమాన్యం ఆమె నైపుణ్యత చాలా గొప్పదని, తను చదువులో ఎంతో శ్రద్ధతో చదువు మీద దృష్టి పెట్టి, ఉత్తమ అవార్డు రావడం కళాశాలకు గర్వకారమని కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. నాగా రం వైష్ణవి పట్టా అందుకోవడం మా కళాశాలకు గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టడం మాకు చాలా ఆనందకరమని ఆమె ను అభినందించారు. ఈ సందర్భంగా ఈ వైష్ణవి తల్లిదం డ్రులు నాగారం నరసింహులు మాధవి తమ కూతురు చదువు లో గోల్డ్ మెడల్ సాధించడం మాకు చాలా సంతోషకరమ న్నారు. ఈ కార్యక్రమంలో రాజు వైష్ణవి, జగదీశ్వర్ సువర్ణ హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా జూకల్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సిర్గాపూర్, (ఫోకస్ న్యూస్)-జులై8:**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు ఆధ్వర్యంలో శనివారం నాడు ఘనంగా జూకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బాణసంచనాలు కేకు కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ రాజు, బాబు నాయక్, శామ్ పటేల్, జబ్బర్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.